ప్రజాశక్తి
ఆదివారం 1 జూన్ 2025
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి

పరిష్కారం అంటూనే జఠిలం..!

◆ ఉక్కు పోరాట నాయకులపై పెరిగిన ప్రభుత్వ నిర్బంధం ◆ 8 మందిపై కేసులు నమోదు
◆ కాంట్రాక్టు వర్కర్లకు నిత్యం బెదిరింపులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉక్కు కర్మాగారం నుంచి తమను అక్రమంగా తొలగించినందుకుగానూ గత నెల 20 నుంచి కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోంది. అప్పటి వరకూ దఫదఫాలుగా సుమారు 4 వేల మందిని తొలగించిన స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం సమ్మె చేపట్టిన వారం రోజుల్లోనే మరో 1480 మంది కాంట్రాక్టు కార్మికులను బయోమెట్రిక్ నుంచి తొలగించి గేటు బయటనే నిలిపివేసింది. సమ్మె చేస్తున్నారనే కక్షతోనే ఇదంతా చేస్తుందా ? లేదా ముందస్తు ప్రణాళిక ప్రకారం కార్మికులను ఎలాగూ వేల సంఖ్యలో తగ్గించుకోవాలన్న కేంద్ర ప్రభుత్వ విధానం ప్రకారం స్టీల్ యాజమాన్యం ఇలా వ్యవహరిస్తోందా ? అంటే కార్మికులు మాత్రం పై రెండూ నిజమేనంటున్నారు.

ఉక్కు దీక్షా శిబిరం వద్ద మోహరించిన పోలీసులు

సమ్మెను అణచివేసే కుట్రలో భాగంగా పలు కుటిలయత్నాలకు ప్రభుత్వం, ఉక్కు యాజమాన్యం దిగుతున్నాయి. ఉక్కు కాంట్రాక్టు కార్మికుల పక్షాన పోరాడుతున్న ఎనిమిది మందిపై వివిధ సెక్షన్‌ల కింద కేసులు బనాయించారు. ఇంత జరుగుతున్నా, నెలల తరబడి కార్మికులను వేల సంఖ్యలో తొలగించేస్తున్నా కూటమి నేతలకు, ముఖ్యంగా స్థానిక ఎంఎల్‌ఎ పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్‌కు పట్టడం లేదు. వారి వైఖరి పట్ల స్టీల్ కార్మికుల్లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. స్టీల్‌ప్లాంట్ సమస్యను తాము పరిష్కరిస్తామంటూనే కూటమి నేతలు దాన్ని జఠిలం చేయడంపై పలువురి నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నాలుగేళ్ల పైచిలుకు కాలంగా ఉద్యమాలు సాగుతున్నాయి. 2024 ఎన్నికల్లో 'కూటమి' పార్టీలైన టిడిపి, జనసేన తమ ప్రధాన అజెండా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించడమేనని నమ్మబలికాయి. ఓట్లు దండుకున్నాయి. అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు సుమారు ఏడాది కావస్తున్నా ఉక్కు సమస్యను పట్టించుకున్నది లేదు. అనకాపల్లి జిల్లాలో తలపెట్టిన అర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు గనులు అడిగారు తప్ప వైజాగ్ స్టీల్‌కు సొంత గనుల కోసం కూటమి నేతలు ఏనాడూ అడగలేదు. దశలవారీగా ప్లాంట్‌ను మోడీ సర్కారు బలహీనం చేస్తున్నా నోరుమెదపడం లేదు. కాంట్రాక్టు కార్మికులను అక్రమంగా తొలగించేస్తున్నా కిమ్మనలేదు. తాజాగా లేబర్‌పై ప్రభుత్వం నిర్బంధాన్ని పెంచేసింది. యాజమాన్యం తాజా అజెండాను చూస్తే పోరాడే నాయకత్వాన్ని మానసికంగా దెబ్బతీసే చర్యల వైపు వెళ్తున్నట్టు కనిపిస్తోంది. అదే సమయంలో ఎంతటి నిర్బంధాన్నైనా ఎదుర్కొని విజయం సాధించి తీరుతామని, తమ ఉపాధిని రక్షించుకుంటామని కాంట్రాక్టు కార్మికులు స్పష్టం చేస్తున్నారు.

నేటి నుంచి డిపోల్లో రేషన్ పంపిణీ

◆ డీలర్లకు కొత్త సవాళ్లు ◆ సొంత డబ్బులతో సిసి కెమెరాల ఏర్పాటు
◆ ఇళ్లకు వెళ్లి సరుకుల అందజేతలో చిక్కులు
◆ ఎండియు వ్యవస్థ రద్దుతో గిరిజనులకు ఇబ్బందులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, మాడుగుల విలేకరి

ఆదివారం నుంచి రేషన్ డీలర్లకు, డిపోలకు దూరంగావున్న ప్రజలకు కొత్త సమస్యలు ఎదురు కానున్నాయి. మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండియు) వాహన సేవలను రద్దు చేసిన కూటమి ప్రభుత్వం డిపోలకు లబ్ధిదారులు వెళ్లి సరుకులు తెచ్చు కొనే పద్ధతిని తీసుకురావడంతో మళ్లీ సమస్యలు ఎదురవనున్నాయి. ప్రభుత్వ తాజా విధానంతో జిల్లాలో 1069 రేషన్ షాపుల పరిధిలోని 5.37 లక్షల బియ్యం కార్డుదారులకు సరుకులు పంపిణీ చేసే 374 ఎండియు వాహనాలు కనుమరుగు కానున్నాయి. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు సరుకులు ఇచ్చే పనిని ప్రభుత్వం డీలర్లకు అప్పగించింది. డిపోల వద్ద సిసి కెమెరాల ఏర్పాటుకు సర్కారు నిధులు ఇవ్వకపోవడంతో అందుకయ్యే పది వేల రూపాయలకుపైగా ఖర్చును డీలర్లే భరించాల్సివుంది.

మాడుగులలోని రేషన్ డిపో

65 ఏళ్లు దాటిన, బరువులు మోయలేని వికలాంగ డీలర్లకు కూడా వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి సరుకులు ఇవ్వడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇళ్లకు వెళ్లి సరుకులు ఇవ్వలేని డీలర్లకు నామినిగావున్న కుటుంబ సభ్యునితో సరుకులు అందజేయాల్సివుంది. జిల్లాలో డిపోలకు వెళ్లలేని వృద్ధులు, వికలాంగులు 66,401 మంది వున్నట్లు గుర్తించారు. వీరికి సరుకులు పట్టుకొని ఇళ్లకు వెళ్లి ఇచ్చే క్రమంలో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని డీలర్లు చెబుతున్నారు. లబ్ధిదారుని వేలిముద్ర, ఐరిస్ లేకుండా సరుకులు ఇవ్వడం సాధ్యంకానందున రేషన్ సరుకులతో పాటు ఈ పోస్ మిషన్, తూనిక యంత్రం వెంటబెట్టుకొని వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లాల్సివుంటుందని వారు చెబుతున్నారు. దీనికి ప్రత్యామ్నాయాన్ని ప్రభుత్వం చూపాలని అంటున్నారు.

ఎండియు విధానం రద్దుతో డిపోలకు దూరంగా వున్న మిగతా 2లో..

ఎస్ఇజెడ్‌లో నిర్మాణాల అడ్డగింత

▶ వార్త 5లో..

ప్రజా సమస్యలను అజెండాలో చేర్చండి

▶ వార్త 2లో..

గెడ్డ వాగులో అక్రమ నిర్మాణం

▶ వార్త 5లో..

డ్యాన్సులతో ఆకట్టుకున్న చిన్నారులు

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం కళా ప్రదర్శనలు, డ్యాన్సులు కట్టిపడేశాయి. ప్రజానాట్యమండలి, శ్రీ సాయి కళానికేతన్, రాగిణి కూచిపూడి నాట్యమండలి, శ్యాం వెస్టన్ డ్యాన్స్ అకాడమీ సంస్థల ఆధ్వర్యంలో గత నెల 1 నుంచి 30 వరకు కరాస వద్దగల హష్మీ భవన్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పలు రకాల డ్యాన్సులను పిల్లలకు నేర్పించారు. వారు నేర్చుకున్న డ్యాన్సులను ముగింపు ఉత్సవంలో భాగంగా శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శించారు. కందుకూరి వీరేశలింగం జీవిత విశేషాలు ఆధారంగా రూపుదిద్దుకున్న నృత్యరూపకం ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విశాఖ బాలోత్సవం అధ్యక్షులు పి.రఘు, అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వి.ఎస్.పద్మనాభరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.చంటి మాట్లాడుతూ పిల్లల వికాసం కోసం, మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నేటి నుంచి డిపోల్లో రేషన్ పంపిణీ

గిరిజనులు వ్యయప్రయాసలు పడాల్సి వస్తుంది. జిల్లాలో నాతవరం, గొలుగొండ, దేవరాపల్లి, మాడుగుల, రోలుగుంట, చీడికాడ, కోటవురట్ల మండలాల్లోని అనేక నాన్ షెడ్యూల్ గ్రామాలకు రహదారి సౌకర్యం, అందుబాటులో రేషన్ డిపోలు లేవు. ఎండియు విధానంలో రహదారి సౌకర్యమున్న ప్రదేశం వరకు వాహనంలో సరుకులు వెళ్లేవి. ఆదివారం నుంచి వాహన సేవలు ఆగిపోవడంతో కాలినడకన సరుకులు మోసుకొని గిరిజనులు వెళ్లాల్సివుంటుంది. మాడుగుల మండలం తాటిపర్తి రేషన్ డిపో పరిధిలో గరికబంద, బిల్లలపాలెం, కాశీపురం, అజేయపురం వున్నాయి. ఇవి డిపోకు రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో వున్నాయి. రహదారి సౌకర్యంలేని డిపోకు వచ్చి సరుకులు మోసుకొని గిరిజనులు వెళ్లాల్సివుంటుంది.

రేషన్ డిపోలు సిద్ధం

ఆదివారం నుంచి రేషన్ సరుకుల పంపిణీ డిపోల నుంచి జరగనుంది. సరుకుల పంపిణీ సమర్థవంతంగా జరిగేలా ఏర్పాట్లు చేశాం. ప్రతి నెలా వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు డీలర్లు వెళ్లి సరుకులు అందజేయనున్నారు. ప్రతి నెలా 1 నుంచి 15 వరకు సరుకులను డిపోల వద్ద ఇవ్వనున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు డిపోలలో డీలర్లు వుంటారు. ఆ సమయాల్లో లబ్ధిదారులు సరుకులు తీసుకోవాలి.

కెవిఎల్ఎన్.మూర్తి,
అనకాపల్లి జిల్లా పౌరసరఫరాల అధికారి

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

చదువు ప్రాధాన్యత, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను సమ్మర్ క్యాంపుల ద్వారా నిర్వహించి పిల్లలకు నేర్పించడం చాలా ఆనందదాయకమైన విషయమని అన్నారు. భవిష్యత్తులో బాలబాలికలకు ఇటువంటి శిక్షణా శిబిరాలను పై మూడు సంస్థలు నిర్వహించి ప్రత్యేకమైన డ్యాన్సుల్లో తర్ఫీదు ఇచ్చి సమాజ వికాసానికి తోడ్పాటు అందించాలని సూచించారు. దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా అనే గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జి.రమణ, సహాయ కార్యదర్శి జి.స్టాలిన్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్‌వి. రమణ, ఎం.నాగేశ్వరరావు, కూచిపూడి డ్యాన్స్ మాస్టర్ ఎం.రాగిణి, వెస్ట్రన్ డ్యాన్స్ మాస్టర్ బి.శ్యామ్, లాస్య, యోగితా బిందు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. డ్యాన్సులు ప్రదర్శించిన బాల బాలికలకు బాలోత్సవం అధ్యక్షులు పి.రఘు చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.

ప్రజా సమస్యలను అజెండాలో చేర్చండి

- మేయర్‌ను కోరిన సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలోని పలు అంశాలపై ఈ నెల 6వ తేదీన జరిగే కౌన్సిల్ సమావేశంలో ప్రధాన లేదా సప్లిమెంటరీ అజెండాలలో ప్రజా సమస్యలను పెట్టాలని మేయర్ పీలా శ్రీనివాసరావును కోరుతూ సిపిఎం ఫ్లోర్ లీడర్, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు శనివారం వినతిపత్రం అందజేశారు. జివిఎంసి పరిధిలో ప్రస్తుతం ఆస్తి పన్ను పెంపు కోసం రీ సర్వే చేపట్టారని, కౌన్సిల్‌లో చర్చ లేకుండా ఇలా చేపట్టడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. కనుక ఆస్తి పన్ను రీ సర్వే, ఆస్తి పన్ను తగ్గింపు, ఆస్తి పన్ను పేర్ల మార్పు, పట్టాలు లేని ఇళ్లకు ఆస్తి పన్ను, 45 గజాల్లోపు ఇళ్లకు రూ.50 పన్ను విధింపు వంటి వాటిపై చర్చ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాలనీ పార్కులు, ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల హక్కులకు రక్షణ కల్పించాలని కోరారు. గత కౌన్సిల్ సమావేశంలో వచ్చే కౌన్సిల్ సమావేశంలో టిడిఆర్ సమస్యపై అజెండా పెట్టి చర్చిద్దామని నిర్ణయించారని, ఈ నేపథ్యంలో టిడిఆర్‌పైనా అజెండా ఉండాలన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులలో బారీ అక్రమాలు జరిగాయని తెలిపారు. జి 20 సందర్భంగా చేపట్టిన పనులపై చర్చ జరగాల్సి ఉందన్నారు. కోళ్ల వ్యర్థ పదార్థాల కుంభకోణంపై ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రమాదం పొడచూపుతోందని అన్నారు. రెవెన్యూ షాపులు, ప్రకటనల అద్దెలు ఆదాయాలపై చర్చ జరగాల్సి ఉందన్నారు. జివిఎంసి ఆదాయ వ్యయాలపైనా, గత మూడేళ్ల అకౌంట్స్‌పై ఆడిటర్ల రిమార్క్‌పై చర్చ జరగాల్సి ఉందన్నారు.

సిఐటియు మద్దిలపాలెం జోన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సిఐటియు మద్దిలపాలెం జోన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా డి.అప్పలరాజు, పి.వెంకటరావు ఎన్నికయ్యారు. జోన్ 10వ మహాసభ పిఠాపురం కాలనీలోని సంఘం కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా 16 మంది ఆఫీస్ బేరర్స్, మరో 17 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎంసిహెచ్.అప్పడు, ఉపాధ్యక్షులుగా పి.రాజకుమార్, జెఆర్.నాయుడు, ఐసి.నాయుడు, బి.రత్నం, జి.మంగశ్రీ, కె.సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా ఎ.సింహాచలం, కె.కుమారి, ఎస్.రామప్పడు, సిహెచ్.పార్వతమ్మ, పి.శంకర్రావు, వి.కృష్ణారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి.నరేంద్ర కుమార్‌ను మహాసభ ఎన్నుకుంది. ఈ మహాసభలో స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అక్రమంగా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, నాయకులపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, స్టీల్ ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించి సెయిల్‌లో విలీనం చేయాలని తీర్మానం చేశారు.

నేడు తొట్లకొండపై యోగాసనాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఆదివారం ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రమైన తొట్లకొండపై యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు టూరిజం అధికారిణి జె.మాధవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 నుంచి 8 గంటల మధ్యలో ఇండియన్ నేవీ, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివిధ యోగా అసోసియేషన్ల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

ఉక్కు సమ్మెపై సిఎం జోక్యం చేసుకోవాలి

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న ఐద్వా కార్యకర్తలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉక్కు కాంట్రాక్టు కార్మికుల సమ్మెపై సిఎం చంద్రబాబు జోక్యం చేసుకుని వారి డిమాండ్లను నెరవేర్చాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి అన్నారు. ప్లాంట్‌లో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శనివారానికి 1524వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐద్వా నాయకులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు 12 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి పట్టకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఆర్.విమల, బి.ఈశ్వరమ్మ, కె.మణి, కె.సంతోషం, ఆర్.భవాని, పి.శారద, పి.నాగమణి, ఆదిలక్ష్మి, కె.కుమారి, పుష్ప, జి.మణి పాల్గొన్నారు.

హక్కుల రక్షణ కోసం ఆర్‌టిఐ హ్యూమన్ రైట్స్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మానవ హక్కుల సంరక్షణ కోసం ఆర్‌టిఐ హ్యూమన్‌రైట్స్ ఉందని, అవినీతిని అంతం చేయడానికి వెనుకాడబోమని, ఎవరికి ఎటువంటి అన్యాయం జరిగినా ఆర్‌టిఐను సంప్రదించవచ్చని ఆర్‌టిఐ సౌత్ ఇండియా ఛైర్మన్ ఆల్ఫా కష్ణ అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమ సంస్థ మానవహక్కుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఆర్‌టిఐ చట్టం పౌరులకు సమాచారాన్ని కోరడానికి, ప్రభుత్వ విధులకు బాధ్యత అడిగే హక్కును కలిగి ఉండటం ద్వారా ప్రజాస్వామ్యానికి పటిష్టమైన భద్రతను అందిస్తుందన్నారు.

మల్లికార్జునరావు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సమాచార పౌర సంబంధాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్‌గా మల్లికార్జునరావు ఉత్తమ సేవలు అందించారని జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్.వి.రమణ అభినందించారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విభజన అనంతర ఆంధ్రప్రదేశ్ వరకు రెండు రాష్ట్ర అసెంబ్లీ లలోనూ తన పనితనంతో మల్లికార్జునరావు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రాంతీయ సమాచార ఇంజనీర్ కార్యాలయపు సూపరింటెండెంట్ అన్నమ్మ అసిస్టెంట్ ఇంజనీర్ బాలాజీ, ఎపిఆర్‌ఒ శ్రీనివాసరావు, ఎవిఎస్ వెంకటరావు, సీనియర్ అసిస్టెంట్ మాధవి, పిఆర్‌ఓ కిషోర్ తదితరులు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మల్లికార్జునరావు దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు , రాష్ట్ర సమాచార కేంద్రం, ప్రాంతీయ సమాచార ఇంజనీర్ కార్యాలయం, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'గణిరాజు' కథ స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : గణిరాజు సిరిపురం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఏషియన్ పెయింట్స్ సిఇఒ అమిత్‌సింగిల్ కొనియాడారు. నగరంలోని ఒక హోటల్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్ 'కామ్యాబీ కే రంగ్' లో విశాఖపట్నానికి చెందిన గణిరాజు సిరిపురం ప్రయాణం చేశారన్నారు. 'ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ అకాడమీ' ద్వారా పాఠాలు నేర్చుకొని,గణిరాజుతో పాటు ఎందరోతమ జీవితాలను మార్చుకున్నారన్నారు.

'లిక్కర్ డాన్ చంద్రబాబు'

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : లిక్కర్ డాన్ చంద్రబాబు అని చంద్రబాబు హయంలో 25వేల కోట్ల లిక్కర్ కుంభకోణం జరిగిందని మాజీ ఎమ్మెల్యే, వైసిపి దక్షిణ ఇంచార్జ్ వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు. ఆశీలుమెట్ట కార్యాలయంలో శనివారం 4న జరగనున్న 'వెన్నుపోటు దినం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి రూ.5వేల కోట్లు చొప్పున బాబు అవినీతికి పాల్పడ్డాడని స్వయంగా కాగ్ రిపోర్టులో బయట పడిందన్నారు. ఇంటివద్దకే రేషన్ ఇచ్చి 18,500 మందికి జగన్ ఉపాధి కల్పించారన్నారు. విద్యాశాఖమంత్రి లోకేష్ విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్షల ఫలితాల్లో 50 శాతం పైగా విద్యార్థులు రీవాల్యుయేషన్‌కి దరఖాస్తు పెట్టుకోవడం చరిత్రలో మొదటిసారన్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 29/2018 IN OS 485/2006

బిట్వీన్
రాజాన సన్యాసిరావు ...DHR
అండ్
పైలా కనకరత్నం వగైరాలు ...JDRS

వేలం ప్రకటన

పై నెంబర్ అమలులో DHRకు చెల్లించవలసిన అమలు బాకీ చెల్లించకపోవుటచే పైలా వెంకటస్వామి నాయుడు గారి మరణ అనంతరం ఆయన వారసులుగా JDRS యొక్క స్వాధీన అనుభవంలో ఉన్న ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని **తే.18-6-2025** దిని వేలం వేయుటకు పై కోర్టు వారు నిర్ణయించి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10:30 నిముషముల నుండి సాయంత్రం 5 గంటలలోపు** పై కోర్టులో వేలం వేయబడును. కావున వేలం పాటలు పాల్గొనేవారు పై కోర్టు వారి షరతులకు లోబడి పాల్గొనవలెను.

షెడ్యూల్:- విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ రిజిస్టర్, పరవాడ మండలం, చీపురుపల్లి ఉత్తరం వైపు ఉన్న ఆస్తి వివరాలు. సర్వేనెంబర్ 331-2 లో య 0.14 సెంట్లు. సర్వే నంబర్ 315లో య 0.72 సెంట్లు. సర్వే నంబర్ 261-2లో 0.03 సెంట్లు. సర్వేనెంబర్ 261-11లో య 0.27 సెంట్లు. సర్వే నంబర్ 260-4లో య 0.32 సెంట్లు.

అమీనా విలువ : రూ.15,00,000/-
DHR విలువ : ఇవ్వలేదు
మార్కెట్ విలువ : రూ.16,74,000/-
JDRS విలువ : ఇవ్వలేదు

V.V. జోగయ్య, M. శ్రీనివాసరావు
DHR తరపు అడ్వకేట్స్, అనకాపల్లి
Cell : 9866597557

మహారాజశ్రీ 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) విశాఖపట్నం
E.P. 404/2024 in O.S.498/2022

బిట్వీన్:
శ్రీ చందక రాము ...డి.హెచ్.ఆర్/వాది
అండ్
శ్రీమతి కంఠపురెడ్డి అరుణకుమారి ...జె.డి.ఆర్/ప్రతివాది

నోటీసు

To,
జె.డి.ఆర్/ప్రతివాది:
శ్రీమతి కంఠపురెడ్డి అరుణ కుమారి,
W/o. అప్పలరాజు, హిందు, వయస్సు 46 సం॥లు, నివాసం: డోర్ నెం.40-2-337 శాంతినగర్, కైలాసపురం, విశాఖపట్నం.

ఇందుమూలంగా పై జె.డి.ఆర్./ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు అమలు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు ఆర్డరు వేసినారు. కావున మీరు **తేది. 17-06-2025**కి వాయిదా అయివున్నది. సదరు తేదిన మీరు **ఉ॥ గం॥10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగాగాని లేదా లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షములో పై పిటీషన్ విచారణ చేసి శ్రీ కోర్టు వారు తీర్మాణిం చెదరని తెలియజేయడమైనది.

S.S. CHALAM, Advocate
104 Area, Visakhapatnam. **Cell: 9440615945**

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
Appeal Suit No. 57/2022

Between:
Sri Dalli Shankara Reddy ...Appellant
And:
Sri Sadaram Appala Raju & others ...Respondents

NOTICE

To,
R-7: Sri Sadaram Sanjeeva Rao,
S/o. late Appa Rao,Hindu, aged 45 years, working as Doctor, Government Hospital, Guntur, Presently R/at Akkayyapalem, Visakhapatnam.
R-9: Sri M. Venkata Rao,
S/o. Late Lakshmayya, Hindu, aged 50 years, R/at D.No.33-23-57, Chaluvathota, Visakhapatnam.
R-12: A. Kanakamahalakshmi,
W/o. Atthili Lakshmayya, Hindu, aged 47 years, Rest-do-

Please take notice that the above named appellant filed the above appeal against the decree and order passed in E.A.118/2018 in E.P. 47 of 2003 dated 06-02-2020 by the Principal Senior Civil Judge, Visakhapatnam and the above matter stands posted to **18-06-2025** for your appearance. All of you have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
V.S. PAVAN
Advocate for Appellant,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.53/2025

Between:
Smt. Bora Aruna, Rep. by her GPA Holder Sri Bora Durga Reddy ...Plaintiff
And:
1) Smt. M. Rajeswari
2) Visakhapatnam Metropolitan Region Development Authority, Rep. by its Commissioner ...Defendants

SUMMONS

To,
D-1:Smt. M. Rajeswari,
W/o. Late Vijay Ramaraju, Hindu, aged about 60 years, R/at D.No.11-2-6/B, Near Circuit House, Dasapalla Hills, Visakhapatnam.

Please take notice that the above suit is filed for declaration of the plaintiffs title to the plaint B schedule property and for a consequential relief of recovery of possession of the same from the 1st Defendant and also for damages in a sum of Rs.6,00,000/- (@ Rs.3,00,000/-) per annum for unauthorized use and occupation of the plaint B schedule property for the years 2022 and 2023 and for such other relieves etc., and the same stands posted to **17-06-2025** for your appearance either in person or through an Advocate at **10:30 A.M**. failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. ARUN DEV,
K. RAJA GOPALA RAO,
Advocates,Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 732/2016

Between:
Parimi Lakshmi ... Plaintiff
And:
Thammina Simhadri Naidu & others ... Defendants

SUMMONS

To,
D-7: Yapara Jyothi,
W/o. Chandra Sekhar, Aged 35 years, R/at Ampalem Village, Polaki Mandal, Visakhapatnam District.

Please take notice that the plaintiff has filed O.S.732/2016, seeking a declaration of absolute ownership over the plaint schedule property and other related reliefs. The case is posted for hearing on **19-06-2025** at **10:30 A.M.** You are hereby directed to appear before the Court either in person or through a legal representative on the specified date and time to respond to all material questions. Failure to appear may result in the suit being heard and decided ex-parte in accordance with the law.

(By Order of the Hon'ble Court)
B.K. NAIDU, Advocate
Visakhapatnam.
Cell: 9848077747.

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT GAJUWAKA
E.P. 60/2023 in O.S. 97/2015

Between:
Datla Tirupathi Raju & another ...D.Hr's
And:
GVMC, Rep By its Commissioner & 8 others ... J.Dr's

NOTICE

To
J.Dr.2: Smt. Movva Swarna Kumari,
W/o. late Venkateswara Rao, D.No:1-1-62, Akkireddipalem, Visakhapatnam.
J.Dr.3: Yandava Manju,
W/o. Raju, Near Annapurna Wines, Akkaireddipalem, BHVP Post, Visakhapatnam.
J.Dr.5: Gurugupalli Rama Rao,
S/o. Yerrayya, Near Annapurna Wines, Akkireddipalem, BHVP Post, Visakhapatnam.
J.Dr.6: Devara Vijaya,
W/o. late Nooka Raju, Near Annapurna Wines, Akkireddipalem, BHVP Post, Visakhapatnam.
J.Dr.8: Katha Srinu,
S/o. Demudu, Near Annapurna Wines, Akkireddipalem, BHVP Post, Visakhapatnam.
J.Dr.9: Dasu Parvathi,
W/o. Gowri Sankar, Near Annapurna wines, Akkireddipalem, BHVP Post, Visakhapatnam.

Please take notice that the above named Decree Holders (D.Hr's) have instituted the above E.P against you as Judgment Debtors (J.Dr's)No.2,3,5,6,8 and 9 and the above E.P summons/ Notice have not been served on you in ordinary way and that the Hon'ble Court was pleased to order notice to you by substituted service by way of paper publication. The said EP stands posted to **25-06-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail; else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
V.V. RAVI PRASAD,
J.V. RAMA KRISHNA,
Advocates, Visakhapatnam-24.
Cell: 98485 69707.

ఎన్‌సిసి క్యాడెట్లకు శిక్షణ

ప్రజాశక్తి -మధురవాడ : 13వ ఆంధ్ర బెటాలియన్ వార్షిక శిక్షణ శిబిరం (ఎటిసి-4) రుషికొండలోని గాయిత్రి విద్యా పరిషత్‌లో నిర్వహించారు. పది రోజులపాటు 608 మంది క్యాడెట్లకు 25 రకాల శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆటలు, పాటలు, నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ముగింపు ఉత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గడిచిన పది రోజులుగా ఎల్‌టి కల్నల్, కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ స్వర్ణిం నేతృత్వంలో ఆయుధాలతో ఫైరింగ్, శత్రువులను ఎదుర్కోవడం వంటివి నేర్పించారు. అగ్ని వీర్ ఆర్మీ సెలక్షన్స్ మీద అవగాహన కల్పించారు. సామాజిక అంశాల మీద, సమాజానికి సేవ చేయడం గురించి అవగాహన కల్పించేందుకు బ్లడ్ డొనేషన్ క్యాంపును లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ సంస్థతో కలిసి నిర్వహించారు. పోలీసు అధికారులతో మహిళల రక్షణకు శక్తి యాప్ ఎలా ఉపకరిస్తుంది, ఎలా ఉపయోగించాలి, డ్రగ్స్ వల్ల కలిగే నష్టం, యువత దానికి అడ్డుకట్ట వెయ్యడానికి చేపట్టాల్సిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒతో కలిసి తల్లికి వందనం పేరుతో మొక్కలు నాటారు.

అంగటి రాముకు గుర్తింపు

ప్రజాశక్తి -ఆనందపురం : తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసినందుకు గాను బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అంగటి రాముకు మహానాడులో పార్టీ గుర్తింపు కలిగించింది. సామాజిక మాధ్యమాల్లో లక్షా యాభై వేల పాయింట్లు సాధించిన అంగటి రాముకు గుర్తింపుగా సైకిల్ చిహ్నాన్ని జ్ఞాపికగా భీమిలి గంటా శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, 'పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తనూ టిడిపి ప్రోత్సహిస్తుందన్నారు. అంగటి రామును తర్లవాడ సర్పంచ్ బిఆర్‌బి.నాయుడు అభినందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-మధురవాడ : వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శిల్పారామంలో శనివారం సాయంత్రం జోష్ డాన్స్ అకాడమీ చిన్నారులచే నిర్వహించిన ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. మహాగణపతిం, బ్రహ్మమొక్కటే, మూషిక వాహన, రామాయణ శబ్దం, చక్కని తల్లికి చాంగు బల, అదివో అల్లదివో, గోవింద గోవింద, శివతాండవం, భావములోన గేయాలకు చిన్నారులు రోహిత, ఈషిమిత, మోహన, కుశల, మౌనుక, చిన్నారి, దీపికలు నృత్య ప్రదర్శనలిచ్చారు.

కన్నారావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి- తగరపువలస : సంఘ సేవకులు కీర్తిశేషులు రంగూరి కన్నారావు ఈ ప్రాంత ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. చిట్టివలస శ్రీ లక్ష్మీ శ్రీనివాస కల్యాణ మండపంలో శనివారం కన్నారావు 50వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు పూల మాలలు వేసి నివాళ లర్పించారు. అనంతరం జరిగిన సభలో పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు మాట్లాడుతూ, చిట్టివలస పరిసర ప్రాంత ప్రజలకు ఆయన ఆదర్శనీయులన్నారు. పట్టణ ప్రముఖులు మైలపల్లి షణ్ముఖరావు మాట్లాడుతూ, సమాజ హితమే ధ్యేయంగా ఆయన సేవలు అందించారన్నారు. మాజీ కౌన్సిలర్లు కొప్పల రమేష్, పిట్ట సురేష్ మాట్లాడుతూ, చిట్టివలస ప్రాంత అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్ర ఎంతో గొప్పదని వివరించారు. న్యాయవాది కెఎస్ఎం.సుధాకర్ మాట్లాడుతూ, కన్నారావు కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. డైట్ విశ్రాంత అధ్యాపకులు ఎ.సాంబమూర్తి మాట్లాడుతూ, తన లాంటి సామాన్య, మధ్యతరగతికి చెందిన ఎంతోమందికి విద్యా పరంగా ఆయన వెన్నుతట్టి అందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ సీతారామ దొర

విశ్రాంత హెచ్ఎం పొట్నూరు మురళీ మోహనరావు మాట్లాడుతూ, కన్నారావు భౌతికంగా మన ముందు లేకున్నా ప్రజల మదిలో శాశ్వతంగా చెరగని స్థానం సంపాదించారని పేర్కొన్నారు. రంగూరి కన్నారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రంగూరి సీతారామదొర మాట్లాడుతూ, సమాజ అభ్యున్నతితో పాటు కుటుంబ ఉన్నతికి ఆయన చేసిన త్యాగం ఎన్నటికీ మరువలేనిదన్నారు. సోషల్ వర్కర్ ఎస్.రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా 60 మంది ఆటో డ్రైవర్లకు యూనిఫామ్, మరో 60 మంది పేదలకు, మహిళలకు చీరలు, దుప్పట్లు, గొడుగులు, పాద రక్షలు, బ్రష్, టూత్ పేస్టులు పంపిణీ చేశారు.

రోడ్డంతా బురదమయం

ఇబ్బంది పడుతున్న స్థానికులు

బురదమయంగా సంగివలస - సామ్యవలస రోడ్డు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండో వార్డు పరిధి సంగివలస నుంచి పద్మనాభం మండలం సామ్యవలస వెళ్లే రోడ్డు శుక్రవారం రాత్రి, శని వారం సాయంత్రం కురిసిన వర్షానికి బురదమయమైంది. రోడ్డుపై పాదచారులు, వాహనాల రాక పోకలకు ఇబ్బందిగా మారింది. బురద నీటిలో లారీలు, ఇతర వాహనాలు వెళ్ళే క్రమంలో రోడ్డు పక్కన నడిచే వారిపై బురద నీరు తుళ్లి తగాదాలకు దారితీస్తున్న పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. దాదాపు ఏడాది క్రితం జివిఎంసి తాగునీటి సరఫరా విభాగం అధికారులు పైపులైన్ వేసేందుకు రోడ్డు తవ్వారు. అప్పటి నుంచి రోడ్డు పునర్నిర్మాణం జరగలేదు. ఎండా కాలంలో అటుగా వెళ్లే భారీ వాహనాలతో ధూళి, దుమ్ము స్థానికులను ఊపిరి సలపనివ్వడం లేదు. వర్షం కారణంగా రోడ్డు బురదగా ఉంటుండడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే రోడ్డును పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

బంగారమ్మ పండగలో హాస్యవల్లరి

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం గ్రామ దేవత బంగారమ్మ పండగ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హాస్యవల్లరి అలరిస్తోంది. రాత్రి 8 నుంచి 11 గంటల వరకు కొంతమంది ఉత్సాహవంతులైన గ్రామస్తులు గ్రామంలో ఉన్న కొందరిని అనుకరణ చేస్తూ హాస్యవల్లరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అనుకరణ సన్నివేశాలతో అందరూ కడుపుబ్బా నవ్వుకుంటూ ఆనందంగా గడుపుతున్నారు.

నేరాలు ఘోరాలు

దళిత మహిళను మోసం చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ఆనందపురం: దళిత మహిళ వద్ద డబ్బులు తీసుకుని, భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా మాయ మాటలు చెప్పిన వ్యక్తి మీసాల అప్పలనాయుడును, అతని భార్య శ్రీదేవిని ఆనందపురం పోలీసులు శనివారం అరెస్టు చేశారు. విశాఖపట్నం రామ్ టాకీస్‌కు చెందిన కుంచంగి లక్ష్మి 2000వ సంవత్సరంలో చందక పంచాయతీ పరిధిలో 30 సెంట్ల భూమిని కొందరు మధ్యవర్తుల సాయంతో కొనుగోలు చేశారు. అప్పటికే ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల అప్పలనాయుడు నకిలీ పత్రాలతో భూమిని తనదిగా చూపించి, విడతలుగా లక్ష్మి నుండి రూ.97 లక్షలు తీసుకున్నాడు. భూమిని రిజిస్ట్రేషన్ చేయించమని కోరితే, తప్పించుకుంటూ వచ్చాడు. చివరికి ఆమెపై దాడికి కూడా దిగాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పలనాయుడు అతని భార్య శ్రీదేవిని అరెస్ట్ చేసి భీమిలి 15వ అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అతని కుమారుడు దినేష్, అక్క సుంకరి అప్పలరాముకు స్టేషన్ బెయిలు మంజూరైంది. ఈ కేసును ఎసిపి అప్పలరాజు ఆధ్వర్యాన ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వర్షంతో నువ్వు రైతు దిగాలు

ప్రజాశక్తి -పద్మనాభం : ఇటీవల కురుస్తున్న వర్షాలతో నువ్వు రైతులు ఆందోళనలో ఉన్నారు. మండలంలోని మద్ది, వికె.పాలెం, పద్మనాభం, కృష్ణాపురం తదితర గ్రామాల్లో ఈ ఏడాది నువ్వు పంటను వేశారు. నువ్వు పంట ఏపుగా పెరగడంతో ఆనందంగా ఉన్న రైతులకు ఆరు రోజులుగా కురుస్తున్న వర్షం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే నువ్వు పంట వేయడానికి, కలుపు తీయడానికి ఎకరానికి రూ.15 వేల నుంచి రూ.20 వేలు ఖర్చు చేశారు. వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, పెట్టిన పెట్టుబడి పోతుందని దిగాలు చెందుతున్నారు. ఈ వర్షాల వల్ల మామిడికి కూడా నష్టం వాటిల్లుతుందని, కాయ కుళ్లి అమ్మకానికి పనికి రాదని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి -పద్మనాభం : మానవ హక్కుల పరిరక్షణకు కృషిచేస్తానని మానవ హక్కుల జాతీయ విభాగం కార్యదర్శి భాగం సుధాకర్ చెప్పారు. మండలంలోని పద్మనాభం మండల వైసిపి కార్యాలయంలో శనివారం జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో సుధాకర్‌ను భీమిలి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి చిన్నశ్రీను, ఎంపిపి రాంబాబు అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, రాజకీయ రంగం, సమాజ సేవలోనైనా మంచి చేయడంలో ముందు ఉండాలనే సిద్ధాంతాలు నేర్పిన తన గురువు బోని బంగారునాయుడు బాటలోనే నడుస్తానని తెలిపారు. సమాజంలో మానవ హక్కుల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని సుధాకర్‌ను చిన్నశ్రీను, రాంబాబు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన చలివేంద్రం

ప్రజాశక్తి - మధురవాడ : వనిత వాకర్స్ అధ్యక్షులు జ్యోతికమల ఆధ్వర్యాన ఏప్రిల్ 16న ప్రారంభమైన మజ్జిగ చలివేంద్రం శనివారంతో ముగిసింది. జివిఎంసి 6వ వార్డు పరిధి పిఎం.పాలెం మొదటి బస్సు స్టాప్ వద్ద ఫ్రెండ్స్ వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన 45 రోజులు పాటు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేశారు. ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ 101 గవర్నర్ ద్వారకానాథ్, ఎస్‌బిఐజాక్, ప్రమోద్ చక్రవర్తి, దాసరి శ్రీనివాసరావు, సుభాని, పద్మజ, సత్యవతి, రాజ్యలక్ష్మి, పుష్పలత కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (VI ADDL. DISTRICT JUDGE) :: AT SATHUPALLY
M.A.T.O.P. No. 143 / 2023

Between:
1. Injam Vijay Kumar ... claim petitioner
And
1. Edupuganti Venkata Sridhar and others ..... Respondents

NOTICE

R2. Sri Pavan Properties, C/o Koyyalamudi Venu Gopal, R/o Ground Floor, Pratap Surya Towers Sandeepini, Yendada, Vishakapatnam Urban, Vishakapatnam, 530045

పైన తెలిపిన క్లెయిమ్ పిటీషనర్స్, రెస్పాండెంట్ నెం. 2 అయిన మీ పై మోటారు వాహన ప్రమాద మీపై నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 06-06-2025 న వాయిదా ఉన్నది. ఆ రోజున మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గానిది. 06-06-2025 న ఉ॥ గం॥. 10-30 ని ॥ లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
//కోర్టువారి అనుమతితో//
జి.రామబ్రహ్మ రెడ్డి
న్యాయవాది, సత్తుపల్లి.
సెల్ : 7731054345

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT: GAJUWAKA
E.P. 8/2024 in A.A.187/2018

Between:
M/s. Shriram Finance Limited., Anakapalli Branch, Rep. by its S.P.A. Holder Md. Paravarish ...D.Hr/Petitioner
And:
Vengala Lakshmana Rao & others . . . J.Drs/Respondents

NOTICE

To, **J.Dr No.3:**
Palla Samuel, S/o. Rama Swamy, Hindu, aged about 54 years, R/at D.No.39-28-40, Mahat Colony, Saibaba Temple, Marripalem, Visakhapatnam.

Please take notice that the above named D.Hr/Petitioner filed the above E.P.8/2024 in A.A.187/2018 against you under Order 21 rule 22 & 48 of CPC and the matter stands posted to **16-06-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-06-2025 at 10:30 A.M** in the above Hon'ble Court, failing which the matter will heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
G. GOPALA RAO,
Advocate
Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE ADDL. FAMILY JUDGE AT: VISAKHAPATNAM
F.C.O.P. 2023/2024

Between:
Jeeru (Botta) Jahnavi ...Petitioner
And:
Jeeru Rambabu ...Respondent

NOTICE

To, **The Respondent:**
Jeeru Rambabu,
S/o. Bangarayya, Hindu, aged 37 years, R/at R.H. Colony, Near Nookalamma Temple, Pothinamallayyapalem, Visakhapatnam.

Please take notice that the above FCOP.2023/2024 filed by the petitioner against the respondent for divorce and the matter stands posted to **17-06-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **17-06-2025 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence or set-exparte as per law.

(By Order of the Hon'ble Court)
JAHA AARA
Advocate,
Visakhapatnam,
Cell: 98490 72627.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
E.A.7/2023 in E.P.84/2014 in A.R.C.04/2013

Between:
Sri Dasyam Madhusudhana Rao ...Claim Petitioner
And:
M/s. Shriram City Union Finance Limited, Rep. by its Manager, Dwarakanagar, Visakhapatnam & 3 others ...Respondents

NOTICE

To,
R-2: Sri Dasyam Srinivasa Rao, S/o. Late Raghava Rao, Hindu, aged about 50 years, R/at D.No.2-15-46/1, Sector-9, MVP Colony, Visakhapatnam.
R-3: DasyamLakshmi, W/o. Srinivas, Hindu, aged about 46 years, Rest -do-
R-4: Sri D. Appa Rao, S/o. Not known, Hindu, aged not known, but Major,Rest -do-.

Please take notice that the above named Claim petitioner filed the above E.A.7/2023 seeking to raise the attachment order passed against the schedule property and adjudicate his claim over the same and for other reliefs. Therefore, please take notice that the above matter stands posted to **18-06-2025** for your appearance. All of you have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M.** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Orders of the Hon'ble Court)
V.S. PAVAN,
Advocate for Claim Petitioner
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
E.P.37/2023 in O.S.237/2016

Between:
Galla Venkata Ramana ...D.Hr/Plaintiff
And:
Gandham Prasanna Murthy .... J.Dr/Defendant

Notice under Order-21 Rule-22 of CPC

To,
J.Dr: Gandham Prasanna Murthy, S/o. late Ranganadha Rao, R/at D.No.21-27-9, Ganneru Street, Town Kotha Road, Visakhapatnam.

Please take notice that the above EP filed by the D.Hr under Order XXI Rule 34 of C.P.C for execution of sale deed in favour of D.Hr as per the decree in the above suit dated 31-10-2019 in respect of the schedule property belongs to you therein. The Hon'ble Court was pleased to order notice to you under Order 21 rule 22 of CPC through this publication. Hence, you are hereby required to appear in the Court either in person or through a pleader duly instructed on **16-06-2025 at 10:30 A.M.** If you fail to appear before the Hon'ble Court on that day, the matter will be heard in your absence and necessary orders will be passed.

(By Order of the Hon'ble Court)
M.V.S. NARAYANA,
Advocate
Visakhapatnam.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - మాధవధార : మాధవధారలోని శ్రీ మాధవ యువజన సమాజం ఆవరణలో ఉత్సాహంగా కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. అవినాష్ సావే ఫౌండేషన్ ద్వారా కూన అవినాష్ 6వ వర్ధంతి సందర్భంగా శనివారం, ఆదివారం ఈ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ ఛైర్మన్ కూన వెంకటరావు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు శ్రీ మాధవ యువజన సమాజం ఆవరణలో ఆదివారం సాయంత్రం బహుమతులను ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు

వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -గోపాలపట్నం : వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులచే గోపాలపట్నం వ్యవసాయ శాఖ మార్కెటింగ్ కార్యాలయం ప్రాంగణంలో ప్రభుత్వ విప్ గణబాబు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, శాసనమండలి ప్రభుత్వ విప్ చిరంజీవి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. విశాఖ జిల్లా మార్కెటింగ్ కమిటీ నూతన ఛైర్మన్‌గా యలమంచిలి అపమా ప్రసాద్, వైస్ ఛైర్మన్‌గా వెంకుమహంతి చంద్రశేఖర్, సభ్యులుగా గొల్లపల్లి జగదీశ్వరరావు కాండ్రేగుల లావణ్య, మైలపల్లి తాతారావు, పోతాబత్తుల శ్రీనివాస్, పూజారి జీవరత్నం, నరు శోభా, మొల్లి ప్రశాంత్, స్వర్ణపూడి రాంబాయ్, తమ్మినేని పద్మజ, ఉప్పటి శివశంకర్, ఎలమంచిలి లలితకుమారి, షేక్ మెహబూబ్ సుభానీ, గునిశెట్టి నాగేశ్వరరావు, నాగులపల్లి లత సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

'సింహాచలం' సిబ్బంది ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలం నృసింహస్వామి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, సత్యారావు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం కుటుంబ సభ్యులతో స్వామివారి దర్శనం చేయించి, కల్యాణ మండపంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి ఎన్.ఆనందకుమార్, పిల్లా శ్రీనివాసరావు, డిప్యూటీ ఇంజినీర్ రామరాజు మాట్లాడుతూ, నాగేశ్వరరావు, సత్యారావు సేవలను కొనియాడారు. ఈ సన్మాన సభలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బండారు రాంబాబు, అధికారులు రాజ్యలక్ష్మి, పాలూరు నర్సింగరావు, త్రిమూర్తులు, ఎఇ తాతాజీ, బంగారురాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి చంద్రంపాలెంలోని ఎన్జీవోస్ కాలనీ సమీపంలో కల్యాణ మండపం నిర్మాణానికి కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, పిల్ల వెంకటరావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రంపాలెంలో పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్నారని, వారు శుభకార్యాలు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కల్యాణ మండపం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రంపాలెం గ్రామపెద్దలు, ప్రజలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పొగాకు నిర్మూలన దినోత్సవ ర్యాలీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

సీతమ్మధార : జాతీయ పొగాకు నిర్మూలన దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుంచి సత్యం కూడలి మీదుగా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం వరకు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ, పొగాకు ఒక జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. అందుకే భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాలలో వినియోగించడం నిషేధించిందని తెలిపారు. పొగాకు, ధూమపానం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు ఏటా మే 31వ తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు. పొగాకు వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో ప్రజల్లో ప్రకటనల రూపంలో అవగాహన కల్పిస్తారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ హారిక మాట్లాడుతూ, పొగాకు నియంత్రణ కోసం అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు ధర్మేంద్ర, మోహన్ పాల్గొన్నారు.

మధురవాడ : చంద్రంపాలెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గొట్టేటి రవి ఆధ్వర్యాన పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు.

జిమ్సర్ ఆధ్వర్యాన ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని నిర్వహించారు. గీతం మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జిమ్సర్) సామాజిక వైద్య విభాగం, గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రితో కలిసి ఉచిత నోటి కేన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని, పొగాకు వల్ల కలిగే అనర్థాలపై చర్చా గోష్టిని నిర్వహించారు. స్థానిక పెద జాలరిపేటలోని అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పొగాకు వినియోగానికి సంబంధించిన హానికారక ప్రభావాలపై అవగాహన పెంపొందించడంతో పాటు నోటి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్యులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం ప్రతినిధులు ఎన్.అప్పలరాజు, డాక్టర్ మధుస్మితా చౌదరి, ప్రొఫెసర్ డాక్టర్ దాసరి నిఖిలా దోరా, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో శనివారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు డాక్టర్ డిడి నాయుడు, సెక్రెటరీ యల్లపు శివ, ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ ప్రెసిడెంట్ కాండ్రేగుల వెంకట జగ్గారావు, సెక్రటరీ సిల్లరశెట్టి భాస్కర్, మెంబర్లు దిలీప్ కుమార్ భాస్కరరావు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : పొగాకును ఏ రూపంలో తీసుకున్నా మనిషి ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆర్‌టిసి విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో ద్వారకా బస్ స్టేషన్ వద్ద పొగాకు వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రహ్మ కుమారి శశికళ, ఈగల్ టాస్క్ ఫోర్స్ విశాఖపట్నం సిఐ డాక్టర్. పి.కల్యాణి, శేఖర్ పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న విశాఖ డిఎంహెచ్ఒ జగదీశ్వరరావు

పరిశుభ్రతకు నాంది

ఎఎంసి ప్రిన్సిపల్ సంధ్యాదేవి

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రా మెడికల్ కళాశాలలో పరిశుభ్రతకు నాంది పలికినట్లు ప్రిన్సిపల్ సంధ్యాదేవి తెలిపారు. శనివారం తనను కలిసిన ప్రజాశక్తితో సంధ్యాదేవి కాసేపు మాట్లాడారు. కెజిహెచ్ గైనకాలజిస్ట్ విభాగంలో హెచ్ఒడిగా పనిచేస్తూ మార్చి నెలలో ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. ఈ మూడు నెలల్లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించేలా తీర్చిదిద్దామని చెప్పారు. తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రత పరిరక్షణకు నాందిగా పనిచేయాలని సిబ్బందికి తగు శిక్షణ ఇచ్చామని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు ఉంటున్న గదుల వద్ద బాత్రూం వరకు పాడైపోయిన వాటిని మరమ్మతులు చేసి శుభ్రపరిచి అందజేశామని పేర్కొన్నారు. ఇంకా క్లాస్ రూములు కట్టించాల్సి ఉందని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. విద్యార్థులకు, సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేసేందుకు తగు ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు.

తీర ప్రాంత భద్రతపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధి బోయివీధిలో ఉన్న మత్స్యకారుల సామాజిక భవనంలో శనివారం మత్స్య శాఖ, మెరైన్ పోలీస్ విభాగం ఆధ్వర్యాన తీరప్రాంత భద్రత, మత్స్యకారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రుషికొండ, మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.మురళీకృష్ణ పలు అంశాలపై అవగాహన కల్పించారు. తీర ప్రాంత భద్రతలో మత్స్యకారుల పాత్ర కీలకమని చెప్పారు. తీరంలో అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద బోట్లు కనిపించినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఈశ్వరరావు మాట్లాడుతూ, మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈక్రాప్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మత్స్యకారులకు సూచించారు. బోయి వీధి మత్స్యకార సొసైటీ అధ్యక్షులు వి.సత్యారావు మాట్లాడుతూ, మత్స్యకారులకు రాయితీపై వేట పరికరాలు అందజేయాలని కోరారు.

మధురవాడ మీడియా కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం భీమిలి సమీపంలోని అనిల్ ప్రసాద్ అతిథి గృహం ఆవరణలో నిర్వహించారు. గ్రేటర్ విశాఖ భీమిలి నియోజకవర్గం పరిధి మధురవాడ కేంద్రంగా పిఎం.పాలెం, కొమ్మాది పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులందరూ ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా అద్దంకి సాంబశివరావు, అధ్యక్షులుగా తమ్మినీడి శ్రీనివాస్, కార్యదర్శిగా బసనబోయిన ఆనందరావు, కోశాధికారిగా కొయ్య తోటరామునాయుడు, ఉపాధ్యక్షులుగా నాగోతి నరసింహనాయుడు, పోలిమాటి సునీల్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కెల్లా అభిరామ్, బాలుపాత్రో, కార్యనిర్వాహక సభ్యులుగా రాజేష్, నేమల అనీష్ కుమార్, గొంతిని హరికృష్ణ, గదిలి శ్రీనివాస్, పిల్లా చిన్ని, కోరంగంజి ధర్మారావు, నాగోతి కుమార్‌రాజా ఎన్నికయ్యారు.

ప్రమాదకరంగా దుర్గానగర్ గుంత

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 71వ వార్డు పరిధి దుర్గానగర్ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. పెద్ద గుంత ఏర్పడటంతో బైకులు, ఆటోలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ రహదారి జివిఎంసిలో కొంత భాగం, స్టీల్‌ప్లాంట్‌లో కొంత భాగం ఉన్నాయి. ఆదాని గంగవరం పోర్టుకు చెందిన సరిహద్దుగా ఉంది. దీంతో ఈ రహదారిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంత మరింత పెద్దది కావడంతో రాత్రి పూట ప్రయాణికులు అందులో పడిపోతున్నారు. ఎక్కువగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఇక్కడ ప్రమాదానికి గురవుతున్నారు. బి షిఫ్ట్ ముగించుకొని రాత్రి పది గంటల తర్వాత వచ్చే సమయంలో లైట్లు లేకపోవడంతో గుంతలో పడుతున్నారు. నిత్యం ఈ రహదారిలో గాజువాక నుంచి అచ్యుతాపురం వరకు వందలాది వాహనాలు ప్రయాణిస్తాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

దుర్గానగర్ రహదారి గుంతలో చేరిన నీరు

ఘనమైన మేధో వారసత్వం ఆంధ్ర విశ్వవిద్యాలయం సొంతం

ప్రజాశక్తి- విశాఖపట్నం :ఆంధ్ర విశ్వవిద్యాలయం ఘనమైన మేధో వారసత్వాన్ని కలిగి ఉందని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్ ధనుంజయరావు అన్నారు. ఏయు స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్‌లో శనివారం నిర్వహించిన ఎంబిఎ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందేళ్ల చరిత్ర కలిగిన ఏయు అత్యుత్తమమైన నాక్ గ్రేడింగ్ కలిగి ఉందని చెప్పారు.

ఎస్ఇజెడ్‌లో నిర్మాణాల అడ్డగింత

పునరావాస కాలనీ, నష్టపరిహారం విషయం తేల్చాలని డిమాండ్

ప్రజాశక్తి-రాంబిల్లి

మండలంలోని కృష్ణంపాలెం వద్ద ఎస్ఈజెడ్ ప్రాంతంలో నిర్మాణ పనులను నిర్వాసితులు శనివారం అడ్డుకున్నారు. తమకు పునరావాస కాలనీ, నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించకుండా, తమ భూముల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్ట రాదని, జెసిబిలను అడ్డగించారు. దీంతో మండల తహశీల్దార్, ఎస్ఈజెడ్ అధికారి ఆ ప్రాంతానికి వచ్చి నిర్వాసితులతో మాట్లాడారు. అయితే గత 19 సంవత్సరాలుగా అనేకసార్లు అధికారులు వచ్చి ఇలాగే చెప్పారని, కానీ నేటికీ తమకు పునరావాసం కాలనీ నిర్మాణం చేపట్ట లేదని, చాలాసార్లు మోసపోయామని, మరోసారి మీ మాటలు నమ్మడానికి సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. తమకు ఆర్ అండ్ ఆర్ కాలనీ పంచదారల వద్ద ఇవ్వాలని, మెరుగైన ప్యాకేజీ చెల్లించాలని, అందరికీ ఉపాధి కల్పించాలని, అప్పటి వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. వీరికి సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. కార్పొరేట్లు ప్రయోజనాలే తప్ప, భూములు ఇచ్చిన నిర్వాసితుల అభివృద్ధి ఈ ప్రభుత్వాలకు పట్టదా అని ప్రశ్నించారు. దీంతో అధికారులు కంపెనీ ప్రతినిధులు వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, విజసత్తిబాబు, గ్రామ పెద్దలు ధర్మ, సత్తిబాబు, శంకర్రావు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై డి నాగేంద్ర బందోబస్తు నిర్వహించారు.

అధికారులను ప్రశ్నిస్తున్న సిఐటియు నేత దేముడునాయుడు, నిర్వాసితులు

లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మేజర్ పంచాయతీ గవరపేటలో శనివారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సామాజిక పింఛన్ల పంపిణీ చేశారు. గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఒ వెంకట లక్ష్మి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరం : చోడవరం ద్వారకా నగర్‌లో స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఈవోపీఆర్డి మహేష్, ఈవో నారాయణరావు, టిడిపి నాయకులు దేవరపల్లి వెంకట అప్పారావు, తానవరపు శ్రీను, సత్రు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి, ఇఒ లోవరాజు, కూటమి నేతలు దొండా సన్యాసిరావు, గిరిబాబు, నానాజీ, సింగంపల్లి రమేష్ పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా టిడిపి వడ్డాది పట్టణ అధ్యక్షుడు దొండా నరేష్ వర్గీయులు దీనికి హాజరు కాలేదు. ఎమ్మెల్యే వస్తున్న సమాచారం తమకు అందలేదని దొండా నరేష్ తెలిపారు.

కుమార్ రాజాను అభినందిస్తున్న బూడి, ధర్మశ్రీ, వైసిపి నేతలు

వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా మలసాల కుమార్ రాజా

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా మలసాల కుమార్ రాజాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో శనివారం వైసిపి నాయకులు కుమార్ రాజాకు పూలదండ వేసి దుస్సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, నాయకులు కరణం ధర్మశ్రీ, దీప్ రాజ్, శోభ హైమావతి, బొడ్డేడ ప్రసాద్, మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

డైట్‌లో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసిటిఈ అటల్ -ఎడ్యు స్కిల్స్ సహకారంతో ఈసిఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "అన్సిస్ ఎలక్ట్రోమాగ్నెటిక్ ఎనాలసిస్"పై నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. మే 26 నుంచి 31 వరకు ఇది జరిగింది. ఈ కార్యక్రమంలో యాంటీనాస్, ఎలక్ట్రిక్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పీసీబీ డిజైన్ రంగాలలో ఉన్న అకాడెమిక్స్, పరిశోధకుల కోసం అన్సిస్ ఎలక్ట్రానిక్ డెస్క్టాప్(ఏఈడిటి)పై సమగ్ర జ్ఞానం ప్రాయోగిక అనుభవాన్ని మిస్టర్ ప్రభుపాదసమల్ (రిసోర్స్ పర్సన్) అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వైకుంఠ రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గణేష్ ప్రసాద్ రెడ్డి, ఈసీఈ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణ ప్రియ, డాక్టర్ జి.వి.శ్రీధర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి.శేషగిరి రావు పాల్గొన్నారు.

రేషన్ డిపో ఏర్పాటు చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ మండలంలోని జెఎన్ఎన్‌యుఆర్ఎం బసవతారక రామారావు కాలనీలో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బంగారమ్మ, అన్నపూర్ణ మాట్లాడుతూ ఎండియులు రద్దు చేసి రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు ఇస్తామని ప్రభుత్వాలు చెబుతుందని, అయితే తమ కాలనీ వాసులు దూరంగా ఉన్న రేషన్ డిపోకు వెళ్లి రేషన్ తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందిపడాల్సి ఉంటుందని చెప్పారు. అందువల్ల తమ కాలనీలో ఒకటి రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు సంతోషి, లావణ్య, మంగమ్మ సీతామహాలక్ష్మి, లక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న బసవ తారకరామారావు కాలనీ వాసులు

గెడ్డ వాగులో అక్రమ నిర్మాణం

పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ యంత్రాంగం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అసకపల్లి పంచాయతీలోని ఆసకపల్లి రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ గెడ్డవాగులో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు. అయినా రెవిన్యూ అధికారులు గాని, ఇరిగేషన్ అధికారులు గాని పట్టించుకోలేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.... అసకపల్లి రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 139/ 13 ప్రభుత్వ గెడ్డవాగులో ఆ గ్రామానికి చెందిన కర్రి ఈశ్వరరావు అక్రమంగా షెడ్డు నిర్మించగా దీనిపై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ, ఇరిగేషన్ సిబ్బంది తూతుమంత్రంగా తొలగించే ప్రయత్నం చేశారు. ఆ షెడ్డు ఉండగానే ఆక్రమణదారుడు పక్కా భవనాన్ని నిర్మించి స్లాబ్ వేయడానికి సిద్ధం చేసుకున్నాడు. దీనిపై అధికారులకు గ్రామస్తులు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై దర్యాప్తు చేసి అక్రమ నిర్మాణాన్ని ప్రభుత్వ గెడ్డ వాగులో నుండి తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గెడ్డవాగులో నిర్మిస్తున్న పక్కా భవనం

అసంపూర్తి రోడ్లను పూర్తి చేయాలి

- సిపిఎం ఆధ్వర్యాన గిరిజనుల నిరసన
- బిల్లులు చెల్లించాలని డిమాండ్

అసంపూర్తిగా వదిలేసిన రోడ్డుపై నిరసన తెలుపుతున్న గిరిజనులు

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని వాలాబు, చింతలపూడి పంచాయతీల పరిధిలో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, కాజ్‌వేలను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ ఆయా పంచాయతీల గిరిజనులు సిపిఎం ఆధ్వర్యాన శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న మాట్లాడుతూ ఉపాధి హామీ కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపట్టిన రోడ్ల పనులకు భారీగా బిల్లులు బకాయిలు ఉండటంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. వాలాబు పంచాయతీలో రూ.12 కోట్లతో చేపట్టిన పనులకు రూ.40 లక్షల నిధులే మంజూరయ్యాయని చెప్పారు. వీరభద్రపేటలో రూ.84 లక్షలతో చేపట్టిన రోడ్డుకు ఎర్త్‌వర్క్ వరకు పూర్తి చేసి పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా 166 కిలోమీటర్ల పొడవున 1,354 రోడ్ల నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టర్లు ఖర్చు చేసిన రూ.143 కోట్లలో ఇప్పటి వరకు కేవలం రూ.11 కోట్లు మాత్రమే చెల్లింపులు జరిగాయని, ఇంకా రూ.132 కోట్లు బకాయిలుగా ఉన్నాయని వివరించారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 189 కిలోమీటర్ల పొడవున 1,734 రోడ్లు మంజూరయ్యాయని, "పల్లె పండుగ" పేరిట ఎమ్మెల్యేలు, మంత్రులు రోడ్లకు శంకుస్థాపనలు చేశారని తెలిపారు. కాంట్రాక్టర్లు ముందుగా తమ డబ్బుతో పనులు చేశారని, ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులు నేటికీ విడుదల కాలేదని పేర్కొన్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించి పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని, అందుకు ప్రభుత్వంపై ఎమ్మెల్యేలు, మంత్రులు ఒత్తిడి తేవాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజనులు టి.శంకర్, పి.భీమన్న, సిహెచ్.రాంబాబు, కె.పైడితల్లి, కె.సుదర్శన్, డి.నూకాలు, డి.దేముడు, ఎరకన్న తదితరులు పాల్గొన్నారు.

'వెన్నుపోటు దినం' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 4న వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక రింగ్ రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిన నేపథ్యంలో వెన్నుపోటు దినంగా వైసిపి నిర్వహిస్తుందన్నారు. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పార్టీ అనకాపల్లి పార్లమెంట్ పార్టీ పరిశీలకులు శోభ హైమావతి, పార్లమెంట్ ఇన్‌ఛార్జి కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 83వార్డు కార్పొరేటర్ జాజుల రమేష్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పోలీసులకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులకు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఏఆర్ ఎస్సై ఎం.సుబ్బారావు, నాతవరం ఏఎస్సై డి.శేఖర్, సిఎంఎస్ ఏఎస్సై పి.సత్యనారాయణ, ఏఆర్ ఎస్సై బి.ఆదినారాయణలకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఏఓ ఏ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యరావు, టి.లక్ష్మి, బి.రామకృష్ణ, ఎస్ఐలు ఎన్.ప్రసాద్, బి.రమణయ్య, ఎస్.శేషగిరిరావు, సీనియర్ అసిస్టెంట్ జి.భీమాభాయ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలను పీకేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని కె.సంతపాలెం రెవిన్యూ పరిధిలో తాను నాటి పెంచుకున్న టేకు మొక్కలను పీకివేసిన కసిరెడ్డి దేవుడు, వారి కుమార్తె లక్ష్మిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని శివారు గ్రామం కవికొండల అగ్రహారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోరుపోలు వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన తన పొలంలో పీకిన టేకు మొక్కలను విలేకరులకు చూపించారు. గతంలో నాలుగు సార్లు ఇదేవిధంగా నాటుకున్న టేకు మొక్కలను పీకి వేశారని, కొబ్బరి చెట్లకు యాసిడ్ పోసి చంపివేశారని ఆరోపించారు. అప్పుడు కూడా రెవిన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి ఉన్నానని, బైండోవర్ చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో ఇలాంటి అక్రమాలు చేస్తున్నారని ఇకనైనా వారిపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వెంకటరమణ కోరారు. విలేకరుల సమావేశంలో చల్ల నాయుడు పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున మంచినీరు కలుషితంగా కాకుండా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం గ్రామపంచాయతీ, వైద్యశాఖ, గ్రామీణ నీటిసరఫరా, పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు పడుతున్నందున వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషను చేసిన నీటినే సరఫరా చేయాలన్నారు. కాలువలలోను, పరిసర ప్రాంతాలలోను మురుగునీరు నిలువలేకుండా చూడాలని, మంచినీటి పైపులు లీకేజీలు లేకుండా తనిఖీలు చేయాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి వారం డ్రైడే పాటించాలన్నారు. ఆసుపత్రులలో అవసరమైన మందులు నిల్వచేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

1న పండగలా రేషన్ సరుకుల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ 1వ తేదీ నుండి నిత్యావసర సరుకులు చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పంపిణీ ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లాలోని 1069 చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అన్ని దుకాణాల ద్వారా సరుకులు సక్రమంగా పంపిణీ జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. జూన్ 1వ తేదీ నుండి 15వ తేదీన లోపల కుటుంబంలోని ఎవరైనా వెళ్లి సరుకులు పొందవచ్చునని తెలిపారు. చౌక ధరల దుకాణాలు ఉదయం 8 నుండి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 4 నుండి 8 గంటల వరకు పనిచేస్తాయని, ఆ సమయంలో లబ్ధిదారులు సరుకులు తీసుకోవాలని సూచించారు. 65 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 నుండి 4 గంటల సమయంలో వారి ఇంటి వద్దకే సరుకులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, జిల్లా సప్లయి అధికారి కెవిఎల్ఎన్.మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జైలులో సౌకర్యాల పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి సబ్ జైల్లో నిందితులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికారి ధర్మారావు ఆరా తీశారు. పదో అదనపు జిల్లా జడ్జ్ నరేష్ ఆదేశాల మేరకు సాధారణ పరిశీలనలో భాగంగా శనివారం పరిశీలించారు. నిందితులతో మాట్లాడి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. బెయిల్ కోసం న్యాయ సహాయకులను వినియోగించుకోవాలని సూచించారు. జైల్ సూపరింటెండెంట్ కిరణ్, న్యాయ సహాయకులు తులసి, సాయిరాం, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎండియు వ్యవస్థను కొనసాగించాలి : సిఐటియు

ప్రజాశక్తి-మునగపాక : ప్రజా పంపిణీ వ్యవస్థలో వినియోగదారుల ఇంటికి నేరుగా సరుకులు సరఫరా చేస్తున్న మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్లు (ఎండియు) వ్యవస్థను జూన్ 1 నుండి నిలిపివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని, దానిని కొనసాగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పిఎసిఎస్ ఆవరణలో శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంటియు వాహనాలపై ఆధారపడి ఆపరేటర్లు, అసిస్టెంట్లు 18,620 మంది ఉన్నారని తెలిపారు. ఈ వ్యవస్థను రద్దు చేయడం వల్ల వారంతా రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించకుండా తొలగింపు చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. ఆపరేటర్లు, అసిస్టెంట్లు చేసే పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.

రైతులకు పశు దాణా పంపిణీ

ప్రజాశక్తి-దేవరపల్లి : మండలంలోని ఎ.కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పశువుల దాణాలను ఎంపిపి చింతల బుల్లి లక్ష్మి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ పశు వైద్యాధికారి కె.మంజుషారాణి, నాయకులు పెద్దాడ వెంకటరమణ, రాజి నాయుడు పాల్గొన్నారు.

తెలుగుదేశంలో ముసలం

- పైడివాడ అగ్రహారం నుండి 500 మంది మూకుమ్మడి రాజీనామా

- సబ్బవరం నుండి మరికొంత మంది

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం మండల టీడీపీలో ముసలం ఏర్పడింది. ఈ మేరకు పైడివాడ అగ్రహారం పంచాయితీ ఎంపిటీసీ శీరం అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గినాయుడు, సబ్బవరం మేజర్ పంచాయితీ నేతలు కిల్లి వెంకట సత్యనారాయణ, రోమాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇరువాడ దరి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా పార్టీ అధిష్ఠానం గండి బాబ్జీని నియమించిందని చెప్పారు. అయితే పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారిని గండి బాబ్జీ పట్టించుకోకుండా తనకు అనుకూలంగా ఉన్న కొంతమంది స్థానిక నాయకులతో కలిసి పార్టీ పరంగా వాళ్ళే సొంత నిర్ణయాలు తీసుకొని, మిగిలిన నాయకులు, కార్యకర్తలను పట్టించుకోలేదని ఆరోపించారు. తమకు కనీస గౌరవం ఇవ్వకపోవడం వలన మనస్తాపం చెంది టీడీపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని స్పష్టం చేశారు. పైడివాడ అగ్రహారం గ్రామం నుండి సుమారు 500 మంది కార్యకర్తలు, సబ్బవరంలో కొంతమంది కార్యకర్తలు టీడీపీకి సభ్యత్వానికి మూకుమ్మడి రాజీనామా చేసినట్లు చెప్పారు. రాజీనామా పత్రాలను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు మెయిల్ ద్వారా పంపిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్నాల లక్ష్మి , మాజీ ఉపసర్పంచులు బొబ్బరి సత్యారావు, గండ్రెడ్డి వెంకటరమణ, మాజీ పాల సొసైటీ అధ్యక్షులు కోన సత్యనారాయణ, స్థానిక నాయకులు గౌంతిన జగదీష్, అక్కిరెడ్డి అచ్చిబాబు, గౌంతిని పైడిరాజు, కోన కృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాజీనామా పత్రాలు చూపుతున్న టిడిపి నాయకులు

కంపల్సరీ ట్రాన్స్‌ఫర్‌లో ఉన్న ఉపాధ్యాయులను

స్పాట్ వాల్యుయేషన్ నుంచి మినహాయించాలి

డిఇఒకు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

కంపల్సరీ ట్రాన్స్‌ఫర్‌లో ఉన్న స్కూల్ అసిస్టెంట్లను సప్లిమెంటరీ పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థుల స్పాట్ వేల్యూషన్ నుంచి మినహాయించాలని కోరుతూ అనకాపల్లి డిఈఓ గిడ్డి అప్పారావు నాయుడుకి యుటిఎఫ్ నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ మే 31, జూన్ 1, 2 తేదీలలో స్కూల్ అసిస్టెంట్లు అందరూ ట్రాన్స్‌ఫర్‌లో వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకునే పనిలో బిజీగా ఉన్న నేపథ్యంలో వారందరినీ స్పాట్ వాల్యూస్ నుంచి మినహాయించాలని, లేదా స్పాట్ వాల్యుయేషన్ని రీ షెడ్యూల్ చేయాలని కోరారు. ప్రభుత్వమే ట్రాన్స్‌ఫర్ బదిలీల షెడ్యూల్‌ని ప్రకటించి, మే 31 జూన్ 1, 2 తేదీలలో స్కూల్ అసిస్టెంట్లందరూ తప్పనిసరిగా కంప్యూటర్లలో వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని నిర్దేశించి అవే రోజుల్లో మరల సప్లమెంటరీ పరీక్షల పేపర్లను మూల్యాంకనం చేయమని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. పేపర్లు దిద్దడానికి రాని ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయని అధికారులు చెప్పడం భయపెట్టడంతో సమానమన్నారు. ప్రభుత్వమే రెండు రకాల షెడ్యూల్స్‌ని ప్రకటించడం సరికాదన్నారు. సదరు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని డీఈఓ అప్పారావు నాయుడు హామీ ఇచ్చారు.

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నేత చిన్నబ్బాయి

వడ్డాదిలో మళ్లీ అక్రమ నిర్మాణం

నిర్మాణం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది బిఎన్ రోడ్డును ఆనుకుని ఉన్న విలువైన స్థలంలో మళ్లీ అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. సర్వే నెంబరు 41/1లో 20 సెంట్ల గ్రామకంఠం స్థలం ఉంది. ప్రస్తుతం అక్కడ సెంటు స్థలం విలువ రూ.20 లక్షలు... ఈ లెక్కన మొత్తం స్థలం రూ.4 కోట్ల విలువ చేస్తుంది. పూర్వం ఇక్కడ బస్ షెల్టర్ నిర్మించారు. కాలక్రమేణా ఈ భవనం శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారింది. విలువైన స్థలం కావడంతో గతంలోనే ఆక్రమణదారుల కన్ను పడింది. బస్ షెల్టర్ భవనాన్ని కూల్చివేసి స్థలాన్ని చదును చేయించారు. స్థానికుల ఫిర్యాదుతో బస్ షెల్టర్ కూల్చివేసిన వారిపై గతంలో పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది వెళ్లి పనులు నిలిపివేయించారు. ఈ స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ సమావేశంలో వైస్ ఎంపిపి దొండా లలిత అధికారులను కోరారు. ఆక్రమణదారులు కొన్ని రోజులపాటు ఆగినట్లే ఆగి మళ్లీ ఆ స్థలంలో పనులు కొనసాగిస్తున్నారు. బస్ షెల్టర్ కూల్చి వేసిన స్థలం పక్కన నిర్మాణం చేస్తున్నారు. అయినా అధికారులు ఇపుడు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. వడ్డాదిలో సామాజిక అవసరాలకు ప్రభుత్వ స్థలం ఎక్కడా లేదు. ఇది ఆక్రమణకు గురైతే భవిష్యత్తులో ప్రజావసరాలకు స్థలం దొరకదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడవల్సిన అధికారులే ఉదాసీనంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే పనులను అడ్డుకుని స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

పంచాయతీ ఇఒ వివరణ

ఈ విషయంపై పంచాయతీ ఇఒ లోవరాజును ప్రజాశక్తి వివరణ కోరగా, ఈ స్థలం విషయంలో రెండున్న రేళ్ల క్రితం పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాం. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణానికి ఎటువంటి అనుమతి లేదని తెలిపారు.

నవధాన్యాల పంటలతో వ్యవసాయానికి మేలు

దేవరాపల్లి : రైతులు భూమిలో నవధాన్యాల పంటలు వేయడం వల్ల భూమి గుల్లబారి తద్వారా భూమిలో వానపాములు వృద్ధి చెంది వ్యవసాయానికి మేలు చేస్తాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.మోహనరావు అన్నారు. మండలంలోని చిన్ననందిపల్లి, మారేపల్లి గ్రామాల్లో శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో మండలవ్యవసాయ శాఖ అధికారి ఎల్ వై కాంతమ్మ, ఏఈఓ కిరణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

కరణం ధర్మశ్రీ కారు అద్దంపై గవర్నమెంట్ విప్ అని రాసి ఉన్న దృశ్యం

నిబంధనలకు విరుద్ధంగా ధర్మశ్రీ వాహనం

- నేటికీ ఎమర్జెన్సీ హార్న్, ప్రభుత్వ విప్ స్టిక్కర్

- పట్టించుకోని పోలీసు అధికారులు

ప్రజాశక్తి అనకాపల్లి రూరల్ : వైసిపి అనకాపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి కరణం ధర్మశ్రీ వాహనం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తోంది. కరణం ధర్మశ్రీ ప్రభుత్వ విప్‌గా పని చేసిన మాట వాస్తవమే. పదవిలో ఉన్నప్పుడు హంగు ఆర్భాటాలు మామూలే. కాని అధికారం, పదవి పోయి ఏడాదవుతున్నా నేటికీ ఆయన కారు మోగించే హార్న్ ఎమర్జెన్సీ హార్న్. అధికారంలో ఉన్నప్పుడు వాడారు అంటే సరే. ఇప్పుడు అధికారం పోయినా కరణం ధర్మశ్రీ కారు హార్న్ మోత మాత్రం మామూలుగా లేదు. ఏదో అత్యవసర వాహనం అంబులెన్స్ వెళ్తున్నట్టు హార్న్ మోగుతుంది. అంతేనా ఆయన వాహనంపై ఇంకా ప్రభుత్వ విప్ అనే స్టికర్ మాత్రం పోలేదు. వాహనాలపై సౌండ్ విషయంలోనూ స్టిక్కర్ల విషయాలపై సామాన్యులపై పెత్తనం చేసే పోలీసులు ధర్మశ్రీ విషయంలో మాత్రం విస్మరించారు అన్నది క్షేత్రస్థాయిలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-పరవాడ : పరవాడలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు 8 వారాలుగా బకాయి పడ్డ వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరుతూ పరవాడలో శనివారం ఉపాధి హామీ కార్మికులు పని ప్రదేశంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 8 వారాల నుండి కూలి డబ్బులు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికలోతో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

సాగు పద్ధతులు, పథకాలపై అవగాహన

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని నారపాడు, అమృతపురం గ్రామాలలో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పథకాలపై, సాగు పద్ధతులపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. డిహెచ్ఓ ప్రభాకర్‌రావు, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రాజ్ కుమార్, డాక్టర్ ఎం వెంకటేశం, టి.కిరణ్, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం సత్తిబాబు, డాక్టర్ ఏ సౌజన్య, డాక్టర్ కిషోర్ కుమార్ తదితరులు రైతులకు అవగాహన కల్పించారు.

విజయరామరాజుపేట వంతెన పరిశీలన

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం విజయరామరాజు పేట గ్రామం వద్ద కూలిపోయిన వంతెనను చోడవరం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పీవీఎస్ రాజు శనివారం పరిశీలించారు. ఈ వంతెన పక్కన తాత్కాలికంగా నిర్మించిన అప్రోచ్ రోడ్డును పూర్తి స్థాయిలో పటిష్టంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అల్లం రామప్పరావు, ఈర్లే శ్రీరామ్మూర్తి, కర్రి తమ్ము నాయుడు, దాడి సూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలి

▸▸ నిర్వాసితులకు అన్ని సదుపాయాలతో లేఅవుట్ ఏర్పాటు ▸▸ హోం శాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి-నక్కపల్లి: నిర్వాసితులకు అన్ని సదుపాయాలతో లేఅవుట్ ఏర్పాటు చేస్తామని, అభివృద్ధికి సహకరించాలని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలసి ఎపిఐఐసి, రెవిన్యూ అధికారులు, కారిడార్ నిర్వాసిత గ్రామాలైన డి ఎల్ పురం, రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లా విశాలమైన సాగరతీరం, జాతీయ రహదారి కలిగి పారిశ్రామిక అబివృద్ధికి ఎంతో అనుకూలంగా ఉందన్నారు. బల్క్ డ్రగ్, ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణలో నిర్వాసితులైన ప్రజలకు బోధిగలం గ్రామం వద్ద 151 ఎకరాల విస్తీర్ణంలో అన్ని సదుపాయాలతో లేఅవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి 5 సెంట్లు ఇంటి స్థలం, ఇల్లు నిర్మించుకునేందుకు 9 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 693 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తున్నామని, 209 కోట్లతో లే అవుట్ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లేఔట్ లో పాఠశాల,అంగన్వాడీ, కమ్యూనిటీ హాల్, ఆట స్థలం తదితర అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసిత గ్రామాలలో 289 మంది చదువుకున్న యువత ఉన్నట్లు గుర్తించడమైందని, వారికి ఒక్కొక్కరికి 30 వేల రూపాయలతో నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని, సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. నిర్వాసిత గ్రామాల సర్పంచులు, నాయకులు వారి గ్రామాలలో గల సమస్యలు తెలియజేయగా, అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లాలో టాయ్స్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామని, దాని ద్వారా 25వేల మంది మహిళలకు ఉపాధి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత, నర్సీపట్నం ఆర్డిఓ వీవి రమణ, తహసిల్దారు నరసింహమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

ఉద్దండపురంలో అనిత పర్యటన

నక్కపల్లి: మండలంలో ఉద్ధండపురం గ్రామంలో శనివారం ఉదయం హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ముందుగా గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పింఛన్ నగదును అందజేసి, వారిని ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్న టిడిపి కార్యకర్త ఆవాల నాగేశ్వరరావును పరామర్శించారు. అనంతరం గోవింద్ ఇంటికి వెళ్లిన మంత్రి అనిత.. స్వయంగా టీ కాచి, ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా, రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ, పాయకరావుపేట పట్టణంలో అన్నా క్యాంటీన్‌కి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో నక్కపల్లి ప్రభుత్వ హాస్పటల్ వద్ద కూడా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూన్ నెల నుంచి తల్లికి వందనం పథకం అమలులోకి వస్తుందని, మహిళలకు ఉచిత బస్సు పథకం ఆగస్టు 15 నాటికి ప్రారంభం కానుందని వెల్లడించారు. ఉద్ధండపురం జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సీసీ కెమెరాలు, స్టాఫ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యాలయం ముందు కూర్చున్న ప్రజలు

అధికారుల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-కోటవురట్ల: తహసిల్దార్ కార్యాలయానికి వివిధ సమస్యలపై వచ్చే ప్రజలు అధికారుల రాక కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి శనివారం నెలకొంది. ఉదయం 11 గంటలు దాటినా కార్యాలయానికి ఎవరు విధులకు హాజరుకాకపోవడం పట్ల వివిధ పనుల పై వచ్చే పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, గ్రామ రెవెన్యూ అధికారులకు పింఛన్ పంపిణీ కార్యక్రమం ఉండగా ఆర్ ఐ పర్మిషన్ లీవ్ లో ఉన్నారు, తహసిల్దార్ సహా ఉప తహసిల్దారు, సీనియర్ అసిస్టెంట్ ఆర్డీవో కార్యాలయం లో ఆఫీస్ పనిపై వెళ్లినట్లు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. దీంతో అధికారుల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది.

కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

ఉద్యోగులకు యోగా శిక్షణ

నక్కపల్లిలో యోగా చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రతి రోజు యోగా చెయ్యడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని ఆర్‌డిఒ షేక్ అయేషా అన్నారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు జిల్లాలో ఉన్న మాజీ సైనికులతో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా గురువులు మంగియ్య, బి. అప్పారావు పర్యవేక్షణలో ఆర్డీఓ షేక్ ఆయిషా, జిల్లా సైనిక సంక్షేమ అధికారి కృష్ణారావు, మాజీ సైనికులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో హనుమంతరావు, తహసీల్దార్ బి విజయ కుమార్ పాల్గొన్నారు.

మునగపాక : స్థానిక రాహుల్ గాంధీ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఎంపీడీవో ఉషారాణి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు యోగా శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపిఎం వై బాలరాజు, ఏవో ప్రసాద్ కుమార్, సూపరింటెండెంట్ సిహెచ్ లక్ష్మి, సీసీలు శ్రీను, వేణు, రామకృష్ణ, నాగమణి, అనురాధ, వివోఏలు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండల కేంద్రంలో మే 27 నుండి వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి నిర్వహించిన యోగా శిక్షణ శనివారం ముగిసింది. కార్యక్రమంలో ఎంపీడీవో వి విజయలక్ష్మి, బి.పైడ్రాజు, ఎం.హేమసాయి, తహసిల్దార్ ఎం.లక్ష్మి, ఏపీఓ వరహాలు బాబు, ఏపిఎం రాజబాబు, ఈఓపిఆర్‌డి విజయలక్ష్మి, ఈవో లవరాజు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : అచ్చుతాపురం శాఖా గ్రంధాలయంలో శనివారం విద్యార్థులకు యోగా చైతన్య తరగతులను గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరరావు నిర్వహించారు. విద్యార్థులకు యోగ గురించి రిసోర్స్ పర్సన్ ఆర్ సత్యనారాయణ వివరించారు.

నక్కపల్లి: మండలంలోని ఉపమాక వెంకన్న ఆలయ మండపం వద్ద శనివారం సాయంత్రం పలు ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ప్రొటోకాల్ యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, తహసీల్దార్ నర్సింహమూర్తి, ఎంపీడీవో డీ సీతారామరాజు పర్యవేక్షించారు. యోగా గురువు దవరసింగి రాంబాబు, సాయి నేతృత్వంలో మాస్టర్ ట్రైనీ ఆదిత్య రుత్విక్ తదితరులు యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడారు. యోగాంధ్రలో రిజిస్ట్రేషన్లు పెంచాలని, ఆదివారం సెలవును కూడా రద్దు చేశారని, మరో రెండు రోజుల పాటు శిక్షణ వుంటుందన్నారు.

తనిఖీలు చేపడుతున్న సిఐ

పాన్‌షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : వేమలపూడి గ్రామంలో ఖైనీ, గుట్కా వంటి ప్యాకెట్లు విక్రయాలపై సీఐ రేవతమ్మ పోలీస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. శనివారం సాయంత్రం పలు పాన్ షాప్ లలో తనిఖీలు చేసి చట్ట ప్రకారం విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో నిషేధిత పదార్థాల అమ్మకం నేరంగా పరిగణించ బడుతుందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామం లోని పాఠశాలలు, కాలేజీలకు సమీపంగా ఉన్న అన్ని షాపులను పోలీసులు పరిశీలించారు.

2న తాగునీటి సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్- 2 వార్డ్ నెం.6, 7 పరిధిలో జూన్ 2న తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జివిఎంసి తాగునీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలియజేశారు. గోస్తని హెడ్‌వాటర్ వర్క్స్ నుండి త్రాగు నీటిని పంపింగ్ చేయు ప్రధాన 700 ఎంఎండయా పైప్‌లైన్ మారికవలస ఎంఆర్‌ఎఫ్ టైర్స్ షోరూం దగ్గర లీక్ అవుతుండడం వల్ల మరమ్మతులు చేపడుతున్నామన్నారు. జోన్ 2 వార్డ్ నెం. 6 లో కొమ్మాది, ఎంఎస్‌ఆర్ లే అవుట్, సాయిప్రియ లే అవుట్, సంపత్ నగర్, లక్షివానిపాలెం యస్.సి. కాలనీ, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం. పి.యం.పాలెం, అశోక్‌నగర్, తులసి నగర్, వార్డ్ నెం.7లో చంద్రం పాలెం, కళానగర్, కష్ణనగర్, యన్.జి.ఓస్ కాలనీ, వుడా కాలనీ ఉన్నాయన్నారు. ప్రత్యమ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తారని తెలిపారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-పాడేరు : జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తామని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా పరిశ్రమల అధికారులు, వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు, ట్రాన్స్కో, పొల్యూషన్ అధికారులతో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎం ఎస్‌ఎంఇలను ప్రోత్సహిస్తామన్నారు. పి.యం. విశ్వకర్మ, ఎంఎస్‌ఎంఇ సర్వే, పిఎంఇజిఎ, దరఖాస్తుల స్వీకరణ, పథకాలు మంజూరు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై సమీక్షించారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ కేటగిరీలలో రుణాలు పొంది మోసాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా సక్రమంగా నిర్వహిస్తున్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ ప్రాంతాలలో మేళాలు నిర్వహించి పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రాయితీల వివరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జి. రవిశంకర్, సహాయ సంచాలకులు రమణారావు, ఎపిఎస్ఎఫ్‌సి మేనేజర్ శ్రీనాద్, వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.సంద్, జిల్లా ఉద్యానవన అధికారి పి.రమేష్ కుమార్‌రావు, నైపుణ్యాభివృద్ధి అధికారి పి.రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: పొగాకు ఉత్పత్తులు సేవించడంతో అనేక దుష్పరిణామాలు కలుగుతాయని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. శనివారం నో టుబాకో డే పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ అంబేద్కర్ కూడలి నుండి ఐటిడిఎ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, పొగాకు వినియోగం, ధూమ పానంతో నోటి, ఊపిరితిత్తుల కేన్సర్ వచ్చే అవకాశముందన్నారు. యువత ధూమ, మత్తు పదార్థాల వినియోగం విడనాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారి . జమాల్ బాష పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

విద్యార్థులకు క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి- నక్కపల్లి: మండలంలో చినదొడ్డుగల్లు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జనార్దన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

సన్మానిస్తున్న సిబ్బంది

పోర్టు ట్రాఫిక్ మేనేజర్‌కు అభినందనలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్ట్ ట్రాఫిక్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన రాంశంకర్ యాజ్జిని పోర్టు ట్రాఫిక్ డిపార్ట్మెంట్ సిహెచ్‌డి సూపర్‌వైజర్, సిబ్బంది కలిసి అభినందించారు. రాంశంకర్ యాజ్జి సీనియర్ డిప్యూటీ మేనేజర్‌గా విశాఖపట్నం పోర్టులో సుదీర్ఘకాలం సేవలందించారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కె.భీమలింగం, జివి.రమణ, జి.వెంకట్, ధర్మరాజు, గంగాధర్, ధనరాజ్, మ సేను, నక్క అప్పారావు పాల్గొన్నారు.

హాజరైన పిల్లలు, ఉద్యోగులు

ముగిసిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే సమ్మర్ క్యాంపు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఈస్ట్‌కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్ 23 నుంచి మే 30 వరకు అనురాగ్ మాంటిస్సోరి స్కూల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ 2025 శనివారం విశాఖపట్నం రైల్‌క్లబ్‌లో ముగిసింది. నెలరోజుల పాటు జరిగిన క్యాంప్‌లో, కరాటే, యోగా, కాలిగ్రఫీ, డ్రాయింగ్, చెస్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కీబోర్డ్, గాత్ర సంగీతం, నృత్యాలలో సెషన్లు నిర్వహించారు. ఈ సంవత్సరం మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్యాబ్రిక్ డిజైనింగ్, టైలరింగ్ తరగతులు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈస్ట్‌కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోప్రా మాట్లాడుతూ ఈ శిబిరం పిల్లలు రైల్వేల యొక్క విస్తారమైన వనరులను ఉపయోగించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ ఉపాధ్యక్షురాలు మధుస్మితా సాహూ కార్యదర్శి అంకితశర్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లికార్జున

యోగాలో భాగస్వాములను చేయాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో ప్రజలు భాగస్వామ్యమయ్యేలా పక్కా చర్యలు చేపట్టాలని, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్, యోగా ఉత్సవాల మొబలైజేషన్,ట్రాన్స్ పోర్టు నోడల్ అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున జిల్లా అధికారులకు సూచించారు. ఏర్పాట్లను పర్యవేక్షణకు శనివారం జిల్లాకు ఆయన వచ్చారు. కలెక్టరేట్ సమావేశ భవనంలో కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, జెసి మయూర్ అశోక్, ఇపిడిసిఎల్ సిఎండి పధ్వీతేజ్‌తో కలిసి వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రతి 24 చదరపు అడుగులకు ఒక్కరి చొప్పున యోగాసనాలు వేసేందుకు అనువుగా ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలను తీసుకొచ్చే వాహనాల నిర్వహణలో పక్కాగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో చేపట్టిన చర్యలను మ్యాపుల సాయంతో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వివరించారు. జెసి, ఇపిడిసిఎల్ సిఎండి భీమిలి ఆర్‌డిఒ సంగీత్ మాథుర్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

భ్రమ.. భ్రష్టుత్వం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

గాడిద వెనక నడిచినా, నేరస్తుల వెంట వెళ్లినా, గజం ముందు నడిచినా గండం కొనితెచ్చుకున్నట్లేనని దార్శనికత కలిగిన వారు చెబుతుంటారు. వీరు ఏ అర్థంలో, ఏ అనుభవంతో చెప్పినా వాటికి దూరంగా వుండడమే ఉత్తమం. ఇగేలా చెబుతారులే అనుకొని దగ్గరగా వెళ్లిన అధములు, రాసుకు తిరిగే మూర్ఖులు ఉన్నకొద్దిపాటి జ్ఞానాన్ని పోగొట్టుకొని ఎలా పడరానిపాట్లు పడుతుంటారో చూస్తుంటాం. అబద్ధానికున్న అకర్షణ సత్యంలో కనబడదు. భ్రమలో పొందిన తన్మయత్వం వాస్తవికతలో అగుపించదు. అందుకనే, అబద్ధం, భ్రమ అనే ఆయుధాల్లాంటి రెండు పదాలు మోసగాళ్లకు మహా బలాన్ని అందిస్తుంటాయి. అవే, మోసపోతున్నవారిని మరింత బలహీనులను చేస్తుంటాయి. అబద్ధాలు చెప్పి గెలిచిన వారిప్పుడు మరో నాలుగేళ్లపాటు ప్రజలను భ్రమలో పెట్టి కాలం నెట్టుకొచ్చే మార్గాలు అన్వేషిస్తున్నారు.

ప్రభుత్వరంగ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ ప్రమాదం నుంచి తప్పించాలని కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు నిర్విరామ పోరాటం చేస్తుంటే, సొంత గనులు కేటాయించి దీన్ని రక్షించకుండా నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్ వస్తోందని చెప్పి దానికి రాయితీలను సర్కారు ప్రకటిస్తోంది. విశాఖ స్టీల్‌లో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి పొందుతున్న వేలాది మంది కార్మికులను వీధినపడేసి, వస్తుందో, రాదో తెలీని మిట్టల్ వైపు చూడమంటోంది ప్రభుత్వం. విశాఖ స్టీల్‌లో ఉద్యోగుల తొలగింపులు జరుగుతుంటే, ప్రయివేటు పరిశ్రమలో ఉద్యోగులకు భద్రత ఎక్కడ వుంటుంది ?. కూటమిలోని భాగస్వామ్య పార్టీలైన టిడిపి, జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై మాట్లాడకుండా హనుమాన్, తిరంగా యాత్రలు చేస్తున్నారు. కలిసిమెలిసి బతుకుతున్న ప్రజల మధ్య విద్వేషాలు నింపుతున్నారు.

కోవిడ్ భయంతో వణుకుతున్న ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక కోవిడ్ చికిత్స గదులు, పడకల స్థాయి, ఆక్సిజన్ సరఫరా వంటి అంశాలపై సమీక్షించి మెరుగైన వైద్యసేవలు అందించేలా యంత్రాంగాన్ని సంసిద్ధం చేయకుండా మ్యాట్లు పట్టుకొని తిరుగుతూ యోగాలు చేస్తున్నారు. యోగాను సర్వరోగ నివారణిగా ప్రచారం చేసి కోవిడ్‌ను జనాలకు వదిలేశారు. జూన్ 21న జరిగే యోగా డే వరకు వేరే పని ప్రభుత్వానికీ, ప్రభుత్వ యంత్రాంగానికి వున్నట్లులేదు. యోగా చేయకపోవడం వల్లే కోవిడ్ వచ్చిందని రోగులకు చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు. జిల్లాలో ఉపాధి కూలీలకు వేతన బకాయిలు, మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో రహదారులు, భవన నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక మధ్యలో నిలిచిన పనులు ప్రజాప్రతినిధులకు పట్టడంలేదు. ఎన్ఎఒబి, నక్కపల్లి విసిఐసి నిర్వాసితుల సమస్యలను కాలపరిమితిలోపు పరిష్కరించే ప్రణాళికబద్ధ ప్రయత్నం వీరు చేయడంలేదు. ఉపాధి కూలీలు, నిర్వాసితుల పరిహారం, పునరావాసం, ఉపాధి సమస్యలను పోరాటాలతో సిపిఎం వెలుగులోకి తీసుకొస్తోంది. సమస్యల ప్రాతిపదికన ఆయా తరగతుల ప్రజలు కదిలితే తప్ప ఈ ప్రభుత్వమూ, ప్రభుత్వ యంత్రాంగమూ స్పందించేలా లేవు.

శివప్రసాదరాజుకు ఘన సన్మానం

శివప్రసాదరాజును సన్మానిస్తున్న మేయర్, కార్పొరేటర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ తప్పనిసరని, ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో ఉద్యోగ విరమణ పొందిన జివిఎంసి ప్రధాన ఇంజినీర్ పి.శివప్రసాదరాజును పలువురు కార్పొరేటర్లతో కలిసి ఘనంగా మేయర్ సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఉద్యోగ విరమణ పొందినంతవరకు ప్రతి ఉద్యోగీ అంచలంచెలుగా ఎదుగుతూ తాము చేస్తున్న పనుల్లో భాగంగా ఎన్నో ఒడిదుడుకులకు, ఒత్తిళ్లకు లోనవుతారని, వాటన్నింటినీ అధిగమించి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తూ 62 ఏళ్ల వచ్చే వరకూ ఉద్యోగం చేయడం ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పి.శివప్రసాదరాజు జివిఎంసిలో ప్రధాన ఇంజినీర్‌గా జివిఎంసి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అందుకు సహకరించిన వారి కుటుంబ సభ్యులకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జివిఎంసి కార్పొరేటర్లు బల్లా శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, శరగడం రాజశేఖర్, గొలగాని వీరారావు, బొండా జగన్నాథం, కొణతాల సుధా, గొలగాని పోలారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల ప్యాకేజీ చెల్లించాల్సిందే

- లేకుంటే పోరాటం తప్పదు : నిర్వాసితులు

హోం మంత్రికి వినతిపత్రాన్ని ఇస్తున్న సిపిఎం నేత అప్పలరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి: వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులలో ఇళ్లలు కోల్పోతున్న కుటుంబాలలో 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ 25 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని, నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకోవాలని లేకుంటే పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, చందనాడ ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, చందనాడ పంచాయతీ సర్పంచ్ భర్త తళ్ళ భార్గవ్, పలువురు నిర్వాసితులు హెచ్చరించారు. నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో శనివారం హోంమంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ విజయ కృష్ణన్‌ను కలిసి ఏపీఐఐసీ, రెవెన్యూ అధికారులు సమక్షంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, నిర్వాసితుల సమస్యలపై నిర్వాసిత గ్రామాల సర్పంచులు, పలువురు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెూం మంత్రి, అధికారులు ప్రకటించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అప్పలరాజు, పలువురు నాయకులు, నిర్వాసితులు కలిసి తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. హెూం మంత్రి, కలెక్టర్ 8 లక్షల 98 వేల రూపాయలు ప్యాకేజీ ప్రకటించారని, ఇతర సమస్యలపై ఎటువంటి వివరణ కానీ, సమస్యలు పరిష్కారానికి ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. జీవనోపాధి, నివాసాలు, సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు కేవలం 8 లక్షల 98 వేల రూపాయలు మాత్రమే ప్యాకేజీ ఇస్తామంటే నిర్వాసితు లకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో అధికారులు ప్రకటించిన ఈ ప్యాకేజీతో నిర్వాసితులు కనీసం పునాది కూడా కట్టుకోలేరని ఆవేదన వ్యక్తం చేశారు. డి ఫారం, సాగు భూములలో గల చెట్లకు నష్టపరహారం చెల్లించాలని, సాగు భూములకు నష్టపరహారం చెల్లించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారందరికీ 25 లక్షలు ప్యాకేజీ ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. హెూం మంత్రి అనితకు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.అప్పలస్వామి, కె.గోవింద్, నాయుడు, కోదండ, రాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.